గణతంత్ర దినోత్సవ సంబురాలు

ఎల్బీనగర్ మూడు సర్కిళ్ల కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన హయత్‌నగర్ డీసీ యాదయ్య

కార్యక్రమంలో పాల్గొన్న జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ దేవిరెడ్డి కమలాసుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ కార్యాలయంలో పతాక ఆవిష్కరణలో ఏర్పుల గాలయ్య

గ్రీన్‌హిల్స్ కాలనీలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఆర్కేపురం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పెండ్యాల నగేశ్, బీఆర్ఎస్ నాయకులు - ఆర్కేపురం

ఎన్టీఆర్ నగర్ చౌరస్తాలో జాతీయ జెండాను ఎగరవేస్తున్న దేప భాస్కర్‌రెడ్డి, చిలుక ఉపేందర్‌రెడ్డి, పున్న గణేశ్ - ఆర్కేపురం

హయత్‌నగర్ : డివిజన్ సూర్యనగర్ వెస్ట్ కాలనీలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా కమ్యూనిటీ హాల్ వద్ద సూర్యనగర్ వెస్ట్ కాలనీ అధ్యక్షుడు కాసర్ల మహేశ్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాలనీ గౌరవాధ్యక్షుడు జి.వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షులు దొండ నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శి బద్ధం మహేందర్‌రెడ్డి, కోశాధికారి మర్రి వంశీధర్‌రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

సింగరేణికాలనీ మదర్సా చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ యాకుత్‌పురా నియోజకవర్గం ఇన్‌చార్జి సామ సుందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సామ స్వప్నసుందర్ రెడ్డి, మెట్టు భాస్కర్ రెడ్డి

సైదాబాద్ కరణ్‌బాగ్‌కాలనీ పార్క్ వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ అరుణారవీందర్ రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీకారం శ్రీనివాస్ మాల్యాద్రి

మాదన్నపేట మార్కెట్ అంబేద్కర్ విగ్రహం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న దళిత సంఘం నాయకులు సోను, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కొరుడు భూమేశ్వర్, బీఎస్పీ నాయకులు అంగోల రమేశ్ మాదిగ

ఏపీఏయూ కాలనీ పార్క్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మడిగల విజయభాస్కర్ రెడ్డి, శ్యామ్ ప్రసాద్, వెంకట్ రెడ్డి, రమేశ్ రాజు

సలీంనగర్‌లోని ఆజంపురా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సబ్ రిజిస్ట్రార్ పటేల్ సంధ్యారాణి

మలక్‌పేట సబ్ డివిజన్ – 1 జలమండలి కార్యాలయంవద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన డీజీఎం హష్మత్ అలీ

వికలాంగుల సంక్షేమశాఖ కార్యాలయం వద్ద పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర కమిషనర్, ఎండి.శైలజ

మూసారాంబాగ్.. శాలివాహననగర్ బస్తీలో పతాకాన్ని ఆవిష్కరించిన సీనియర్ నాయకులు విజయసింహారెడ్డి

మలక్‌పేట : హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంవద్ద మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ లక్ష్మి, కమిటీ సభ్యులు, గ్రేడ్–కార్యదర్శి చిలక నర్సింహారెడ్డి, మార్కెట్ ఉప సంచాలకులు దామోదర్

పాత మలక్‌పేట డివిజన్‌లోని పోచమ్మ ఆలయ కూడలివద్ద పతాకాన్ని ఆవిష్కరించిన ఆలయ కమిటీ మాజీ చైర్మన్ శంకర్ ముదిరాజ్

మూసారాంబాగ్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేసిన కార్పొరేటర్ బి.భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి

సలీంనగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ వద్ద పతాకానికి గౌరవ వందనం చేస్తున్న పీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్

కందుకూరు తహసీల్దారు కార్యాలయంలో..

శాంతిని కోరేది గీతా జ్ఞానయజ్ఞం

పూజలు చేస్తున్న మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

చంపాపేట : శాంతిని కోరుతూ..నిర్వహించే గీతా జ్ఞానయజ్ఞం కార్యక్రమంలో పాల్గొనాలని మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మూడురోజులుగా కర్మన్‌ఘాట్‌లోని శ్రీలక్ష్మి కన్వెన్షన్ హాల్లో, సూరి శెట్టి సింహయ్య గుప్త, శ్రీనివాస్ గుప్త, సురేశ్ గుప్త, శశిధర్ గుప్త సహకారంతో మురుకుంట్ల రాజేశ్వరశర్మ ఆధ్వర్యంలో శ్రీసర్వ సౌభాగ్య దేవీత్రయ గీతా జ్ఞానయజ్ఞం నిర్వహిస్తున్నారు. మూడోరోజు ఆదివారం నిర్వహించిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ, మహేశ్వరం డీఎస్పీ డి.సునీతారెడ్డి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ప్రొద్దుటూరు రవీందర్ గుప్తా, వీబీజీ ఫౌండేషన్ చైర్మన్ మడిపడిగ రాజు, సభ్యులు మొగుళ్ల పల్లి ఉపేందర్, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు ఊరె లక్ష్మణ్, ఆర్యవైశ్య సంఘం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లకంటి కిరణ్‌కుమార్ గుప్తా పాల్గొన్నారు.

అభివృద్ధికి పెద్దపీట

బడంగ్‌పేట : మీర్‌పేట అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మీర్‌పేటలోని పలు కాలనీల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్ చెరువుల అభివృద్ధికి కోట్లు కేటాయించారని గుర్తు చేశారు. ప్లే గ్రౌండ్ పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువస్తామన్నారు. కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్, కమిషనర్ ఆర్.జ్ఞానేశ్వర్, కార్పొరేటర్లు అర్కల భూపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ సిద్దాల లావణ్య బీరప్ప, రాజేందర్ రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేశ్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణాలు కాపాడండి


శిబిరంలో పాల్గొన్న వైద్యులు, రక్తదానం చేస్తున్న యువత

మలక్‌పేట, జనవరి 26 : రక్తదానం చేసి ప్రాణదాతలు అవ్వాలని, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవటంలో కలిగే తృప్తి ఎనలేనిదని మాజీ ఎమ్మెల్యే శ్రీరాం భద్రయ్య అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సౌజన్యంతో శాలివాహన మల్టీ స్పెషాలిటీ దవాఖాన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. శాలివాహన మల్టీ స్పెషాలిటీ దవాఖాన ఎండీ డాక్టర్ సతీశ్..ఒక వ్యక్తి ప్రతి నాలుగు నెలలకోసారి రక్తదానం చేయవచ్చునని తెలిపారు. 80 మంది రక్తదానం చేయగా, సేకరించిన రక్తాన్ని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రంగారెడ్డి జిల్లా శాఖకు అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఇందిర, దాసరి జయప్రకాశ్, డాక్టర్ సుఖేశ్, డాక్టర్ అభిలాష్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రంగారెడ్డి జిల్లా చైర్మన్ నరసింహారెడ్డి, వైస్ చైర్మన్ పాండుగౌడ్, దవాఖాన సిబ్బంది పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవం సందర్భంగా తెలంగాణ స్వాభిమాన్ పరిషత్ రాష్ట్ర కన్వీనర్ వినయ్‌కిశోర్ యాదవ్ ఆధ్వర్యంలో హనుమాన్ టెంపుల్ వద్ద రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. మాజీ మంత్రి కృష్ణాయాదవ్, బీఆర్ఎస్ యాకుత్‌పురా నియోజకవర్గం ఇన్‌చార్జి సామ సుందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్, నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్జీ, మాజీ కార్పొరేటర్ సహదేవ్ యాదవ్, భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు వీరేందర్ యాదవ్ పాల్గొన్నారు. - సైదాబాద్


హస్తినాపురం వార్డు కార్యాలయం వద్ద జెండావందనంలో పాల్గొన్న కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్, చంద్రశేఖర్‌రెడ్డి

ఎస్కేడీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో పాల్గొన్న బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ లచ్చిరెడ్డి

బీఎన్‌రెడ్డినగర్‌లో జెండావందనం చేస్తున్న మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న

తెలంగాణ జైళ్ల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం చంచల్‌గూడ సికా ఆవరణలో నిర్వహించిన 76వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న జైళ్ల శాఖ డీజీ డాక్టర్ సౌమ్యమిశ్రా, తదితరులు - సైదాబాద్

మలక్‌పేట బధిరుల పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న మలక్‌పేట ట్రాఫిక్ ఎస్సై రాము

సైదాబాద్ ఎల్లోహెచ్ కాలనీలో జెండాను ఆవిష్కరిస్తున్న మలక్‌పేట ఎమ్మెల్యే బలాల, కార్పొరేటర్ అరుణ రవీందర్ రెడ్డి, కాలనీ సెక్రటరీ సూర్యం

గణతంత్ర దినోత్సవం సందర్భంగా న్యూ తక్షశిల స్కూల్ భారీ జాతీయ పథకాన్ని ప్రదర్శిస్తున్న విద్యార్థులు – ఆర్కేపురం

వనస్థలిపురంలో లయన్స్‌క్లబ్, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో 2500 ఫీట్ల జెండాతో ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

కందుకూరు, ఆర్డీవో కార్యాలయంలో గౌరవ వందనం స్వీకరిస్తున్న ఆర్‌డీఓ జగదీశ్వర్‌రెడ్డి



హయత్‌నగర్ తహసీల్దార్ కార్యాలయంలో జెండాను ఎగురవేసిన తహసీల్దార్ కె.జానకి

హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ఇన్‌స్పెక్టర్ నాగరాజు గౌడ్, పోలీసులు

హయత్‌నగర్ జడ్పీహెచ్ఎస్‌లో వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి

బాలాపూర్ తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండి ఎగుర వేసిన తహసీల్దార్ ఇందిరాదేవి

కర్మన్‌ఘాట్ ప్రభుత్వ జిల్లా ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని పలు పోటీల్లో ప్రతిభ కనభరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందిస్తున్న నల్ల రఘుమారెడ్డి

చంపాపేట గాంధీ బొమ్మ చౌరస్తాలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న జిట్ట సురేందర్‌రెడ్డి

ఎల్బీనగర్‌లో ట్రస్టెడ్ అడ్వకేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలకు హాజరై జెండా ఆవిష్కరణ చేస్తున్న అసోసియేషన్ అధ్యక్షుడు ఏ రాజారావు, చిత్రంలో ఉపాధ్యక్షులు జి. శివకుమార్, ఎస్. శ్రీనివాస్, ఉమాదేవి

ఆటోనగర్‌లో తెలంగాణ రాష్ట్ర లారీ యజమానుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసిన రాష్ట్ర అధ్యక్షుడు బూడిద నందారెడ్డి, చిత్రంలో ఎంపల్ల జంగారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, లగ్గోని అంజయ్యగౌడ్, కొండ శ్రీశైలం, ఆకుల శ్రీనివాస్, బొమ్మిరెడ్డి సత్తిరెడ్డి


బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట జెండాను ఎగుర వేస్తున్న కమిషనర్ సరస్వతి

మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట జాతీయ జెండాను ఎగుర వేస్తున్న కమిషనర్ ఆర్.జ్ఞానేశ్వర్

సమస్యల పరిష్కారానికి కృషి

సీఏటీ చైర్మన్‌గా ఏడాది పూర్తయిన సందర్భంగా వెంకటరమణను సన్మానిస్తున్న వ్యాపారులు

మలక్‌పేట : మార్కెట్లో రైతులు, వ్యాపారులకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషిచేయనున్నట్లు తెలంగాణ చాంబర్ ఆఫ్ అగ్రిబ్రేడర్స్ (సీఏటీ) చైర్మన్ చేగూరి వెంకటరమణ అన్నారు. సీఏటీ చైర్మన్‌గా ఏడాది పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని క్యాట్ కార్యాలయంలో మిర్చి, ఉల్లిగడ్డ, చింతపండు, వ్యాపారులు క్యాతం ఈశ్వరయ్య ఆధ్వర్యంలో కె.విశ్వం, బాలాజీ, జగదాంబ శ్రీను, క్యాతం వెంకటేశ్, శ్రీనివాస్‌రెడ్డి, సి.సంజీవరావు, కొండల్, అంజిరెడ్డి నాగులు, ఎక్స్‌పోర్ట్ ప్రెసిడెంట్ శంకర్, బండారు శ్రీను, టి.అనిల్, వి. వెంకటేశ్, మైల రవికాంత్, వంజరి వినోద్, ఓమ్ ట్రేడింగ్ కృష్ణ, సుధాకర్, సత్యలింగం, మిత్ర రాజు, ఆర్.రమణ, కృష్ణారెడ్డి, శ్రవణ్‌కుమార్, సాయిబాబా, కె.వాసు ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో బట్కిరి వివేకానంద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దుగ్గు జగదీశ్‌కుమార్, ఎం.కృష్ణ, వ్యాపారులు పాల్గొన్నారు.

ఆసరా పెన్షన్, తెల్లరేషన్ కార్డులు జారీచేయాలి

మాట్లాడుతున్న రాష్ట్ర ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు

హయత్‌నగర్ : ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు ఆసరా పెన్షన్, తెల్లరేషన్ కార్డులు జారీ చేయాలని ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రహమాన్ సోఫీ, ప్రధాన కార్యదర్శి బి.వి. కోటయ్య కోరారు. హయత్‌నగర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. 28న బొమ్మిడి నాగిరెడ్డి గార్డెన్‌లో జరిగే రాష్ట్ర 11వ మహాసభకు జిల్లాల నుంచి విశ్రాంత ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు ఎస్.బుచ్చిరెడ్డి, కె.సత్యం, సీహెచ్ యాదగిరి, బి.వీరస్వామి, ఎన్.ఆర్.స్వామి, హైదరాబాద్ అధ్యక్షుడు పూస నర్సింహ, సికింద్రాబాద్ అధ్యక్షుడు బి.ఎల్.నారాయణ, మహ్మద్ యూసూఫ్ పాల్గొన్నారు.